ప్రజాస్వామ్య హక్కులను హరిస్తే పతనం తప్పదు

విశాలాంధ్ర - విశాఖ: సభలు, ర్యాలీలు, సమావేశాలు, రోడ్ షోలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోని వెంటనే రద్దు చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజలు, కార్మికులు, రైతంగం తమ హక్కులకు భంగం కలిగిస్తే నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు ఈ హక్కులను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పోలీసు బలగాలను ఉపయోగించి హరించాలని చూస్తే పతనం తప్పదనే హెచ్చరించారు.

అవ్వాతాతల ఆనందమే సీఎం లక్ష్యం: ఎమ్మెల్యే అదీప్‌రాజ్

విశాలాంధ్ర - పరవాడ: అవ్వాతాతల ఆనందమే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ అన్నారు. బుధవారం పరవాడలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలో 4840 మంది లబ్ధిదారులు ఉండగా, ప్రస్తుతం కొత్తగా మరో 195 మందికి పింఛన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పింఛన్ల పండగను ఆనందంగా జరుపుకుంటున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం తప్పకుండా నెరవేరుస్తున్నారన్నారు. రూ.2వేల పింఛన్‌ను పెంచుకుంటూ ఈ ఏడాది రూ.2750 వరకూ తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఇన్‌చార్జి అన్నంరెడ్డి అజయ్‌రాజ్, ఎంపీపీ పైల వెంకటపద్మలక్ష్మి, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, నాయకులు పైల శ్రీనివాసరావు, సిరిపురపు అప్పలనాయుడు, చుక్క రామునాయుడు, ఎంపీడీవో హేమసుందరరావు, స్థానిక నాయకులు, అదికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యలో సాంకేతిక విప్లవం

విశాలాంధ్ర - జి.మాడుగుల: ప్రభుత్వ విద్యలో సాంకేతిక విప్లవం మొదలైందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు, టీచర్లకు ఎమ్మెల్యే బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్కారు బడుల్లో సమూల మార్పులను తీసుకొచ్చిం దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ దొర, పిఎసిఎస్ చైర్మన్ మత్స్యకొండం నాయుడు, వైసీపీ నాయకులు నాగూర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గాయత్రీ దేవి, ఎంపీటీసీలు గబ్బాడ సన్యాసిదొర, యువజన నాయకులు లంకెల కళ్యాణ్, గెమ్మెలి సర్పంచ్ సీదరి రాంబాబు, ఎంపీడీవో జయ సాగర్, ఎమ్మార్వో అప్పలస్వామి, ఎంఈఓ నాగభూషణం పాల్గొన్నారు.

పవర్ కెనాల్ గండి కాంక్రీట్ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - సీలేరు: డొంకరాయి పవర్ కెనాల్ గండికి కాంక్రీట్ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఏపీ జెన్‌కో సీలేరు కాంప్లెక్స్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కెకెవి.ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనాల్‌కు ఇన్‌సైడ్ కాంక్రీట్ పనులను పూర్తి చేస్తామన్నారు. అవుట్ సైడ్ పనులు పూర్తి చేయడానికి మరో మూడు రోజుల సమయం పడుతుందన్నారు. కాంప్లెక్స్ పరిధిలోని ఇంజనీర్ల పర్యవేక్షణలో పనులు నాణ్యతా లోపం తలెత్తకుడా సాగుతున్నాయన్నారు.

కాంతిలాల్ దండేను కలిసిన సురేష్ కుమార్

విశాలాంధ్ర - హుకుంపేట: ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేని బుధవారం విజయవాడ తన కార్యలయంలో అల్లూరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తెడబారికి సురేష్ కుమార్ మర్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల సమస్యలను ఆయన దృష్టకిం తీసుకువెళ్లారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య సహాయకులను నియమించాలని కోరారు.

ముత్తంశెట్టి చేతుల మీదుగా కొత్త పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలోని బుధవారం పాండ్రంగి అల్లూరి సీతారామరాజు సభ వేదిక వద్ద కొత్త పెన్షన్‌దారులు 257 మందికి స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం 2750 రూపాయలకు పెరిగిందని వచ్చే సంవత్సరం 250 పెంపుతో మూడు వేలకు చేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ రాంబాబు, వైసీపీ మండల అధ్యక్షుడు లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి అమజూరి అప్పారావు, స్థానిక సర్పంచ్ పల్లి ఝూన్సీ, మహేష్, ఎంపీటీసీ పిన్నింటి నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: ఆనందపురం మండల పరిషత్ కార్యాలయంలో నూతన పెన్షన్ల వారోత్సవం సందర్భంగా 312 మంది లబ్దిదారులకు భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా నూతన పెన్షన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లవ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, మండల వైసీపీ అధ్యక్షులు బంక సత్యం, జెడ్పీటీసీ కోరాడ వెంకటరావు, ఎంపీపీ మజ్జి శారద ప్రియాంక, వైస్ ఎంపీపీలు పాండ్రంకి శ్రీను, బొట్ట ధనలక్ష్మి రామకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్రావు, వ్యవసాయ మార్కెటింగ్ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, మండల ప్రధాన కార్యదర్శి సచివాల కన్వీనర్లు, కోన శ్రీనివాసరావు, వికలాంగుల విభాగం అధ్యక్షులు కోరాడ అప్పలస్వామి నాయుడు, షినగం దామోదర్‌రావు, షినగం పెద్ద రామారావు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రౌతు, విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీను, సర్పంచ్లు గంట జగదీశ్వరరావు, లొడల రమణ పాల్గొన్నారు.

డమకులో బెల్ట్ షాపుల జోరు

విశాలాంధ్ర - అనంతగిరి: ప్రభుత్వం బెల్ట్ షాపులకు అడ్డుకట్ట వేసేందుకు మద్యం దుకాణాలను ప్రవేశపెట్టగా మండలంలో కొన్నిచోట్ల బెల్ట్ షాపులు జోరుగా నిర్వహణ జరుగుతున్నాయి. మండలంలో గల డమకు గ్రామంలో మూడు షాపుల్లో నల్ల బెల్లం బెల్టు నిర్వహణ జరుగుతు న్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. కొండిబ పంచాయతీ పరిధిలో గల ఈ గ్రామం ప్రధాన రహదారిని ఆనుకొని ఉంది. మారుమూల గ్రామాల్లో జరుగుతున్న రోడ్డు పక్కనే యదేచ్ఛగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు జరువు తున్నప్పటికీ ఎవరికి పట్టనట్లు ఉండటం బాధాకరమని, బెల్ట్ షాపులను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

హెటిరో కంపెనీకి 55 మంది గీతం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో ఎమ్మెస్సీ ఆర్గానిక్ మరియు ఎనలిటికల్ ఆఖరి సంవత్సరం విద్యార్థులను, బి.ఫార్మశీ విద్యార్థులను ప్రముఖ ఔషధ పరిశ్రమ హెటిరో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎంపిక చేసుకుందని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్.వంశీకిరణ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో పెద్దఎత్తున 50 మంది ఎమ్మెస్సీ విద్యార్థులు, 5గురు బి.ఫార్మశీ విద్యార్థులు హెటిరో సంస్థలో క్వాలిటి ఎనలిస్ట్, క్వాలిటీ కంట్రోలర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం అని ఆయన పేర్కొన్నారు. కాగా విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎమ్.బాలకుమార్, గీతం స్కూల్ ఆఫ్ ఫార్మశీ డీన్ డాక్టర్ రామారావు, సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు అభినందించారు.

పెన్షన్ల పంపిణీ లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా

విశాలాంధ్ర - చింతపల్లి: అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందజేయడం ద్వారా వారికి ఆర్థిక ఆసరా చేకూరు తుందని వైస్ ఎంపీపీ సాగిన వెంగళరావు, అంజలి శనివారం పంచాయతీ సర్పంచ్ పేట్ల రాజుబాబు (సిపిఐ)లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలకు అతీతంగా పంపిణీ చేస్తున్న పెన్షన్లకు తోడు నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

టి.అర్జాపురం హైస్కూల్ విద్యార్థులు ఉదారత

విశాలాంధ్ర - రావికమతం: బోన్ మేరో వ్యాధితో బాధ పడుతున్న కొత్తకోట పాఠశాల విద్యార్థి గర్రెడ్డి నీరజ్‌కి టి.అర్జాపురం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు రూ.10, 235 సేకరించి తమ ఉదారతను చాటుకున్నారు. విద్యార్థి నులు గ్రామంలో తిరిగి, కొంతమంది జనవరి 1కి గ్రీటింగ్స్‌కి ఖర్చు పెట్టకుండా ఆ డబ్బులని విరాళంగా, తమ వంతు సహాయంగా గర్రెడ్డి నీరజ్‌కి అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఆర్.ఎస్.నాయుడుకి అందజేశారు.

ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట: మండలం ములియాపుట్టు పంచాయతీ విలియాపుట్టి గ్రామంలో ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా కార్యదర్శి ఎస్.హైమావతి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, ఎటు వంటి దాడులు జరిగిన సహించేది లేదంటూ మహిళలకు జరుగుతున్న సమస్యలపై పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కొండమ్మ, పి.కాంతమ్మ, ఆర్.కళావతి, గంగ, సత్యవతి, గణిత, మోదకొండ, కొండమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అప్పన్న హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి హుండీ ఆదాయం 54 రోజులకు గాను రూ.1,83,09,154/- లభించినట్టు పూర్తి అదనపు బాధ్యతల ఈఓ వేంద్రపు త్రినాథ్ తెలిపారు. అప్పన్న స్వామిని ఎమ్మెల్సీ వంశీకృష్ణ దంపతులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, రాంబాబు ధర్మకర్తలు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆల య సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి, వై.శ్రీనివాసరావు, జంగం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెన్షన్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - మల్కాపురం: పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక 62వ వార్డు గాంధీజీ వీధి సచివాలయం సత్యనారాయణకి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు వినతిపత్రం అందజేశారు. విద్యుత్ లింకు లేకుండా పెన్షన్ ఇవ్వాలని, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లకు రకరకాల షరతులు పెట్టి ప్రజలను ఇబ్బంది పెట్టడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వి త్రినాథ్, డి.గోపాలరావు, నందన, ఎస్.శ్రీను పాల్గొన్నారు.

పథకాల చేరువపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: గసభ సచివాలయం పరి ధిలో ఉన్న ప్రతి ఒక్క గిరిజనుడికి సంక్షేమ పథకాలు అం దివ్వడంలో ప్రత్యేక దృష్టిసారిస్తానని ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి సునీత చెప్పారు. బుధవారం 4వ గ్రామ సభలో 9 మందికి సర్పంచ్ సునీత, ఎంపీటీసీ వంతాల జెమ్మలు పెన్షన్లను పంపిణీ చేశారు. పంచాయతీ నిధులతో మంచినీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. వీధి దీపాలు ప్రతి గ్రామంలో కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప-సర్పంచ్ కొర్రా మహదేవ్, గసభ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

జీవో 1ను తక్షణం వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర - పెదగంట్యాడ: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు రోడ్డు షోలకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే వైసీపీ ప్రభుత్వం జీవో నెంబర్ 1ని తీసుకువచ్చిందని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం జీవో ప్రతులను తగలబెట్టి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోక్యాడ ముత్యాలు, నామాల పెంటయ్య, శ్రీముషిరి శ్రీను, స్థానిక

నాయకులు అండిబోయిన రాము నాయుడు, ఉరుకుటి వెంకటరావు, టేకేటి పెంటయ్య, దోమ్మేటి పెరుమాళ్, బస అప్పల రెడ్డి, కాకినాడ అప్పలరాజు, మొల్లి రమణ, వెల్లంకి రమణ, వనుము రమణ, బత్తిన పెంటయ్య, పట్నాల అప్పల రాజు, బత్తిన సన్యాసిరావు, దోమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్‌లో బదిలీలు

పలు జోన్‌ల ఏసీపీలు మార్పు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగంలో అంతర్గత బదిలీలు జరిగాయి. గత కొన్ని నెలల క్రితం జీవీఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన రాజబాబు క్షేత్రస్థాయిలో పరిపాలన గాడిలో పెట్టేందుకు కొన్ని విభాగాల్లో అధికారులను బదిలీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జోనల్ కమిషనర్లు బదిలీలు జర్గ్గా, బుధవారం టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీలకు పచ్చ జెండా వేశారు. జోన్ 1 భీమిలి ఎసిపి గా డి. శ్రీనివాసరావును నియమించారు. జోన్ 2 మధురవాడలో టీపీఎస్ విధులు నిర్వహిస్తున్న కె.ఝాన్సీని కూడా జోన్ 1 భీమిలికి బదిలీ చేశారు. జోన్ 8 పెందుర్తిలో టీపీఓ సిహెచ్ రఘునాథరావుకు జోన్ 2 మధురవాడ ఇన్చార్జి ఏసీపీ బాధ్యతలు అప్పగించారు. జోన్ 6 గాజువాక టీపీబీవో వై.హేమంత్ కుమార్‌ను జోన్ 2 మధురవాడకు, జోన్ 3 ఏసీపీ కె.వెంకటేశ్వరరావును యదాతదంగా అదే జోన్‌లో ఏసీపీగా కొనసాగించారు. జోన్ 3లో టీపీఎస్‌గా పనిచేస్తున్న తేజను కూడా యధాతథంగా కొనసాగించారు. జోన్ 8లో పనిచేస్తున్న టిపిబీవో అనితను జోన్ 3కి, జోన్ 4 టీపీవో ఎస్. వినయ్ ప్రసాద్‌ను ఇంచార్జ్ ఏసిపిగా అక్కడే నియమించారు. అదే జోన్‌లో టీపీఎస్‌గా పనిచేస్తున్న ఎస్.వరప్రసాద్‌ను అక్కడే కొనసాగించారు. గాజువాక జోన్ 6లో ఏసీపీ ఐవీ రమణమూర్తిని జోన్ 5 జ్ఞానాపురం ఏసీపీగా, జోన్ 5లో ప్రస్తుతం పని చేస్తున్న శ్రీలక్ష్మిని అదే జోన్‌లో టి పి ఓ గా కొనసాగించారు. జోన్ 5లో ఏసీపీగా విధులు నిర్వహిస్తున్న ఎం.అరుణవల్లిని జోన్ 6 గాజువాక ఎసిపిగా, అనకాపల్లి జోన్ 7కు ఇన్‌చార్జి ఏసీపీగా బాధ్యతలు అప్పగించారు. జోన్ 6 గాజువాకలో టీపీవో రేవతిని అక్కడే కొనసాగించారు. అనకాపల్లి జోన్ 7లో టిపిఎస్‌గా పనిచేస్తున్న విజయకుమార్‌ను అక్కడే కొనసాగించారు. జోన్ 2 మధురవాడ ఏసీపీ శాస్త్రి షాహుబన్‌ను జోన్ 8 పెందుర్తి ఏసీపీగా నియమించారు. జోన్ 3లో టిపిఎస్‌గా పనిచేస్తున్న పి.ప్రమీల రాణిని జోన్ 8 పెందుర్తికి బదిలీ చేశారు. అడ్వర్టైజ్మెంట్ ఏసీపీగా ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ మహాపాత్రును అదే పోస్టులో కొనసాగించినట్లు కమిషనర్ బదిలీ ఉత్తర్వుల వివరాలను చీఫ్ సిటీ ప్లానర్ బి.సురేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో మీడియాకు తెలియజేశారు.

స్థలం కేటాయింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి

ధర్మశ్రీకి గ్రామస్తుల వినతి

విశాలాంధ్ర - అనకాపల్లి: మండలంలో 84వ వార్డు రాజుపాలెం రెవిన్యూ పరిధిలో సర్వే నెంబరు 75/3లో కొత్తూరు నర్సింగరావుపేటలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని కోరుతూ వైసీపీ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీకి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. చోడవరం మండలం జుత్తాడలో జరుగుతున్న గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న కరణం ధర్మశ్రీని కొత్తూరు నర్సింగరావుపేట ప్రజలు కలిసి తమ గ్రామంలో వైసీపీ జిల్లా కార్యాలయం నిర్ణయంపై వ్యతిరేకతను వ్యక్తం చేశారు. గ్రామానికి కావలసిన మౌళిక సదుపాయాలు పాఠశాల, కళ్యాణమండపం, వ్యాయామశాల, గ్రంధాలయం వంటి అవసరాలను గురించి విన్నవించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, వైసీపీ కన్వీనర్ కరణం సురేష్, బల్లిన నాగు, గొల్లవిల్లి అప్పారావు, రమణ, కశిరెడ్డి అప్పలకొండ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ, నిస్పృహలతో రాష్ట్ర యువత

విశాలాంధ్ర - పాయకరావుపేట: నిరాశ, నిస్పృహలతో రాష్ట్రంలో యువత ఉందని, రాష్ట్రంలో యువత వ్యతిరేక ప్రభుత్వం రాజ్యమేలుతుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువశక్తి కోఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ పెదపూడి విజయ్‌కుమార్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువశక్తి యూత్ కోఆర్డినేషన్ కమిటి జాయింట్ కన్వీనర్ బోడపాటి శివదత్ విమర్శించారు. ఈనెల 12వ తేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరిగే యువశక్తి సభను విజయంతం చేయాలంటూ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత కోసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చడంలో జగన్మోహన్‌రెడ్డి విఫలమ య్యారని ఆరోపించారు. ప్రస్తుతం యువత పడుతున్న ఇబ్బందులు జనసేన పార్టీ అధికారంలోకి వస్తే యువత కోసం చేసే పనులు యువశక్తి ద్వారా పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వివరిస్తారని తెలిపారు. జనసేన రాష్ట్ర నాయకులు గెద్దం బుజ్జి ఆధ్వర్యంలో నియోజక వర్గంలో సుమారు 5వేల ఫెక్సీలు ఏర్పాటు చేస్తున్నామని, అధిక సంఖ్యలో యువతతో యువశక్తి కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకేటి గోవిందరావు, పల్లి దుర్గారావు, శివలంక నాగమల్లి, కురందాసు అప్పలరాజు, నాగేశ్వరరావు, పిక్కి స్వామి, పినపోలు సతీష్, చోడిపిల్లి జ్యోతి ప్రసాద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల మధ్య సరిహద్దుపై సర్వే

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని గుడివాడ రెవెన్యూ పరిధిలోని ఉన్న గుడివాడ, కొత్త రేవుపోలవరం గ్రామాల మధ్య సరిహద్దు సర్వేను జిల్లా పంచాయతీ అధికారి శిరీషారాణి పరిశీలించారు. గుడివాడ పంచాయతీ నుంచి మా గ్రామం విభజించిన ఇప్పటికి రెండు గ్రామాల మధ్య ఉన్న సరిహద్దును గుర్తించకపోడంతో ఇబ్బందులు పడుతున్నారని కొత్త రేవుపోలవరం పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో 1995 జరిగిన విభజన సందర్భంగా ఏపి సర్వే నెంబరు కేటాయించారని దానిపై గుర్తించేందుకు రవడం జరిగిందని డీపీఓ తెలిపారు. పలు ప్రదేశాలు పరిశీలించి గ్రామ పంచాయతీలో సమావేశం నిర్వహించారు. సర్వే నంబరు విభజన, సరిహద్దు గుర్తింపు లేకపోవడంతో పంచాయతీ ఆదాయం రావడం లేదని సర్పంచ్ మల్లే లోవరాజు డిపిఓ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డిఎల్‌పివో ఎన్.ఎస్.ఎస్.మూర్తి, ఈవోపిఆర్డీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - రంపచోడవరం: ఏజెన్సీలోని చదువుకొని ఖాళీగా ఉన్న యువతి యువ కులను గుర్తించి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తగు చర్యలు తీసుకోనున్నట్టు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఐటీడీఏ సమావేశ హాలులో ఏడు మండలాలకు సంబంధించిన బ్యాంకు మేనేజర్లతో కలెక్టర్ సుమిత్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి వివిధ రకాలైన చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. మారేడుమిల్లి మండలం గుడిసె పర్యాటక ప్రాంతానికి వచ్చే టూరిస్టులకు వాహనాల అద్దెకిచ్చే విధంగా అటువంటి వారి నుండి కూడా దరఖాస్తులు స్వీకరించాలని అన్నారు. ఏజెన్సీలోని రైతులందరికీ క్రాప్ లోన్లు మంజూరు చేయాలని ఆయన అన్నారు.

జైల్లో కూడు కంటే హాస్టల్లో భోజనం తీసి కట్టు..

విశాలాంధ్ర - నర్సీపట్నం: జైల్లో ఉన్న నేరస్తులకు రోజుకు 60 రూపాయలు చెల్లిస్తున్న ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు 40 రూపాయలు కూడా ఖర్చు పెట్టక పిల్లలు అర్ధాకలితో మల మల మాడి పోతున్నారని తక్షణమే మెస్ చార్జీలు కనీసం 100 రూపాయలకు పెంచాలని విశాఖ జిల్లా దళిత సంఘాల ఐక్యవేదిక (వి ద సం ఐక్యవేదిక) కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండు చేశారు. బుధవారం నర్సీపట్నం వచ్చిన వి ద సం ఐక్యవేదిక నాయకులు ఎస్సీ కాలనీలో ఉన్న హాస్టల్‌ను పరిశీలించారు. అనంతరం బి ఎస్ పి కార్యాలయంలో జరిగిన నర్సీపట్నం జోన్ ఐక్యవేదిక కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. జగన్ సర్కారు దళితులపై పగ పట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని సంక్షేమ పథకాలు అన్ని రద్దు చేసి హాస్టల్ పిల్లలకు భవిష్యత్తు లేకుండా చేస్తుందన్నారు. పాఠశాల పిల్లల కు రోజుకి 46 రూపాయలు ను 100 కి, కాలేజి విద్యార్థుల కు 56 రూపాయలను 120 కి రెసిడెన్షియల్‌కు 57ను 130 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. నడింపల్లి నూక రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నర్సీపట్నం వి ద సం ఐక్యవేదిక నాయకులు పెంట రమేష్, మట్ల అప్పారావు, వడ్లమూరి ఫ్రాన్సిస్, పి.ప్రభు కుమార్, బచ్చుల నూకరాజు తదితరులు పాల్గొన్నారు

పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

డిప్యూటీ సీఎం బూడి

విశాలాంధ్ర - చీడికాడ: ప్రభుత్వం అందిస్తున్న ప్రతిఒక్క పథకాన్ని వలంటీర్లు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఉపముఖ్య మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండల కేంద్రం లోని తులసి కళ్యాణ మండపంలో బుధవారం వలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను నేరుగా ప్రజల్లోకి వెళ్లాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వలంటీర్లను నియమించారన్నారు. టీడీపీ పార్టీ తరుపున నియోజకవర్గం ముగ్గురు తిరుగుతున్నారని వారిలో ఎవరికి టికెట్ ఇచ్చినా వచ్చే ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శారదా వరలక్ష్మి, ఎంపీపీ కూరచా జయమ్మ, పార్టీ మండల అధ్యక్షులు గొల్లవిల్లి రాజబాబు, యర్ర అప్పారావు, పరవాడా రామారావు తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు

సూపరింటెండెంట్ శ్రీలక్ష్మి

విశాలాంధ్ర - కె.కోటపాడు: ప్రైవేటు ఆసుపత్రులకు ధీటు గా రోగులకు మెరుగైన వైద్య సదుపా యాలు అందిస్తున్నట్లు స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సూపరిండెంట్ శ్రీలక్ష్మి తెలిపారు. ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ప్రత్యేక చొరవతో 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారని అన్నారు. అందుకు అవసరమయ్యే నిధులు విడుదల చేయించినట్లు తెలిపారు. ప్రస్తుతం 9 మంది వైద్యులు నిరంతరాయంగా సేవలు అందిస్తున్నారని ఇందులో ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నారని అన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - నాతవరం: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతమయ్యేలా సచివాలయాల సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీఓ యాదగిరీశ్వరరావు తెలిపారు. తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ప్రతీ వారం నిర్మాణాల పురోగతిని వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ జోగారావు, ఏపిఐ చిన్నారావు పాల్గొన్నారు.

ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయాలి

విశాలాంధ్ర - జికేవీధి: ఈ నెల 12న అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఏ ముట్టడి కార్యక్రమాన్ని ఆశ వర్కర్లు, సిహెచ్‌డబ్ల్యూలు జయప్రదం చేయాలని సీఐటీయూ అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లు, సిహెచ్‌డ బ్ల్యూలకు కనీస వేతనం 26000 రూపాయలు ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో ముట్టడి చేపడుతున్నట్టు తెలిపారు.

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - చోడవరం: అపరిష్కృతంగా ఉన్న 108 ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే ధర్మశ్రీను బుధవారం కలసి వారు వినతి పత్రం అందజేసారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 108 ఉద్యోగులను ప్రభుత్వ ఆరోగ్య శాఖలో ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ జోన్-2 కమిషనర్‌గా కె.కనకమాలక్ష్మి

విశాలాంధ్ర - కొమ్మాది: విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో పలువురు జోనల్ కమిషనర్లు బదిలీలయ్యాయి. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మధురవాడ జోన్-2 కమిషనర్ బొడ్డేపల్లి రామును జోన్-1 కమిషనర్‌గా బదిలీ చేశారు. ఆ స్థానంలో అనకాపల్లి జోన్-7 కమిషనర్ కె.కనకమహాలక్ష్మిని మధురవాడ జోన్-2 కార్యాలయ జెడ్సీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్బంధాల మధ్య మహాధర్నా విజయవంతం

విశాలాంధ్ర - పాడేరు: నిర్బంధాల మధ్య మహాధర్నా పాడేరు ఐటీడీఏలో విజయవంతమైందని నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని గిరిజన ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో కన్వీనర్ ప్రభుదాసు అన్నారు. బుధవారం మహాధర్న భగ్నం చేయడానికి ఉన్నతాధికారులు పోలీసులు అనేక కుయుక్తులు పన్నారని అన్నారు. 17 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నా కనీసం ప్రభుత్వం గాని అధికారులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు గాని స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వాపోయారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర మాట్లాడుతూ పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి సరెండర్ చేసేంతవరకు, ఉద్యమం ఆపేది లేదని వారు హెచ్చరించారు. గిరిజన విద్యార్థుల వరస మరణాలపై హై కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పి.లక్కు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫణీంద్ర, రాజశేఖర్, ఏఐటీయూసీ నాయకులు అమర్, జీవన్ కృష్ణ, మహిళా సంఘం నేతలు కంబిడి లతకూమరి, రాణి, స్వరూప, రవణమ్మ, ప్రజా సంఘాల వేదిక నాయకులు చిన్నరావు, వరల్ బాబు, టి.చిరంజీవి, పి.ప్రకాష్, బత్తిరి నరేష్, జాన్ వెస్లీ గిరిజన సంఘం నాయకులు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

348 కొత్త పింఛన్లు మంజూరు

విశాలాంధ్ర - మాకవరపాలెం: మండలంలో కొత్తగా 348 కొత్త పింఛన్లు మంజూర య్యాయని ఎంపీడీఓ అరుణశ్రీ తెలిపారు. డిసెంబరు నెలలో 89 మందికి నోటీసులు ఇవ్వగా వారిలో 58మంది పింఛన్లకు ఎంపికైనట్లు తెలిపారు. మిగిలిన 31 పింఛన్లు పోయాయన్నారు. అలాగే ప్రతీ ఆరు నెలలకొకసారి పింఛన్లు తనిఖీ ఉంటుందన్నారు.

SOUTH INDIAN Bank
డోర్ నం.27-14-1, వార్డ్ నం.16, స్నేహ ఆర్కేడ్, దాసన్నపేట, విజయనగరం, ఏపీ-535002, ఇమెయిల్ ఐడీ-br0991@sib.co.in

బ్యాంకులో తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం

బ్యాంకు నుంచి పొందిన బంగారు రుణాలు చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి విక్రయ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణ మొత్తాలను చెల్లించడంలో రుణగ్రహీతలు విఫలమైనందున తాకట్టులో ఉన్న బంగారు ఆభరణాలను "ఉన్నది ఉన్నట్లు ప్రాతిపదిక" & "ఏమి ఉంటే అది ప్రాతిపదిక" & "రీకోర్స్ లేని ప్రాతిపదిక" పై దిగువ సంతకందారు ఆన్‌లైన్ వేలం నిర్వహిస్తున్నట్లు ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. కింద పేర్కొన్న విధంగా రుణగ్రహీత ఎకౌంట్ నంబర్ల కొరకు తేదీ :12-01-2023 మ॥12:00 గం.నుండి మ॥03:00 గం.ల వరకు https://egold.auctiontiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.

క్ర. సం.	బంగారు రుణ ఖాతా సం.	పేరు	తనాఖా పెట్టిన తేదీ	తనఖా బంగారం బరువు (మొత్తం బరువు గ్రాముల్లో)	బంగారు రుణం మొత్తం
1	0991653000000852	ఇందుపూరి కృష్ణ	18/9/2021	83.01	2,83,200/-
2	0991653000000875	ఇందుపూరి కృష్ణ	24/9/2021	32.91	1,14,000/-

మరింత సమాచారం కొరకు దయచేసి ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్‌టైగర్)ను 6359575981/9023724780 పై సంప్రదించగలరు.

సం/- మేనేజర్, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

పింఛన్లు పెంపు పేరిట జగన్ రెడ్డి మోసం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి: వృద్దులకు, వితంతువులకు, అవ్వ తాతలకు పింఛన్లను అధికారంలోకి వస్తే రూ.3,000 పెంచి ఇస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి దాదాపు నాలుగేళ్ల పాటు మూడు వేల పెన్షన్ ఇవ్వకుండా దశలవారీగా పెంచుతున్నట్లు చెప్పి పేదలను ఒంటరి మహిళలను మోసగించారని మాజీ శాసన మండలి సభ్యులు, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రభుత్వాన్ని విమర్శించారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో జగదీష్ మాట్లా డుతూ ఇటీవల 250 రూపాయలు పెంచుతూ పింఛను 2750 రూపాయలు ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం జగన్ రెడ్డి దిగజారుతనానికి నిదర్శనం అని జగదీష్ మండిపడ్డారు. ధరలను అదుపు చేయడం చేతకాక ప్రజలను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు జగన్ గురి చేశారని మండిపడ్డారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత చంద్రబాబు ముఖ్యమంత్రి అయి పింఛన్లు ఒకేసారి ఐదు రెట్లు పెంచి 1000 రూపాయలు ఇచ్చారని, 2018 నవంబర్ నుంచి దీనిని 2000 చేశారని జగదీష్ గుర్తు చేశారు. అదేవిధంగా చంద్రబాబు నాయుడు అధికారం దిగే నాటికి సుమారు 54 లక్షల పెన్షన్లు ఇచ్చారని, వాటిని కూడా జగన్ రెడ్డి 36 లక్షలని వక్రీకరించడం జగన్ రెడ్డి మోసపూరితతనానికి నిదర్శనమని జగదీష్ అన్నారు. విలేకర్ల సమావేశంలో సీనియర్ టీడీపీ నాయకుడు, అనకాపల్లి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ దొర పాల్గొన్నారు.

గోకులపాడులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని గోకులపాడు గ్రామంలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మొదట ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామచంద్రమూర్తి, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, ఎఇలు దుర్గశంకర్, శ్రీనివాస్, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, ఉప సర్పంచ్ అద్దేపల్లి బాబూరావు, వైసీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు, అల్లాడ నాగరాజు, అంజి, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండల కేంద్రంలో ధ్యానం కోనుగోలు కేంద్ర ను ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎవో సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ఉన్నత యాజమాన్యం తక్షణం స్పందించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్ కార్మికుల నూతన వేతన ఒప్పందం అమలుపై స్టీల్ ఉన్నత యాజమాన్యం తక్షణ స్పందించాలని స్టీల్ సీఐటీయూ అధ్యక్షులు వైటీ దాస్ డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌జెసిఎస్ సమావేశంలో నూతన వేతనం ఒప్పందంపై యాజమాన్యంతో అంగీకారం కుదిరిందని, దానిని సెయిల్ యాజమాన్యం అమలు చేసిందని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో విశాఖ ఉక్కు కర్మాగారంలో అమలు చేయడం కోసం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో జనవరి 31న సమ్మె నోటీసును అందజేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు నాయకులు గంగాధర్, టీవీ కే రాజు, బి ఎన్ మధుసూదన్, భానుమూర్తి, వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సౌకర్యం లేని గిరి గ్రామాల్లో పులి సంచారం

విశాలాంధ్ర - అనంతగిరి: కరెంటు సౌకర్యం లేని గ్రామాల్లో పులి సంచరిస్తోంది. వారం రోజుల్లో పులి దాడిలో మూడు ఆవులు మృతి చెందాయి. అనంతగిరి మండలం రొంపెల్లి, ఎన్ ఆర్ పురం పంచాయతీలోని కరెంటు లేని గ్రామాల్లో గత వారం రోజుల నుండి సోముల అప్పలరాజు, సోముల రామారావు మూడు ఆవులు పులి దాడిలో మృతి చెందాయి. వెయ్యి మంది జనాభా కలిగిన గ్రామాల్లో పులి సంచారంతో రాత్రివేళ నిద్ర పట్టడం లేదని భయాందోళన చెందుతున్నారు. కొంతమంది చీకటి పడగానే గద్దెలలో తలదూర్చుకొని తలుపు లేని ఇండ్లు బిక్కుబిక్కుమని అరచేతుల్లో గుండె పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. కరెంటు సౌకర్యం కోసం స్తంభాల వేయడం కోసం ఫారెస్ట్ అడవుల్లో గుంతలు తవ్వితే ఫారెస్ట్ అనుమతులు లేవని కరెంటు రాకుండా చేసేసారు. పులి బారి నుంచి గిరిజనులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు బూరు పెంటయ్య, గోవిందరావు కోరారు.

పార్చ్మెంట్ కాఫీ దళారులకు విక్రయించి మోసపోకండి

విశాలాంధ్ర - చింతపల్లి: మన్య ప్రాంతంలో సాగవుతున్న కాఫీని తక్కువ ధరలకు అమ్మి దళారుల చేత గిరిజనులు మోసపోవద్దని పాడేరు కాఫీ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ అన్నారు. అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం చింతపల్లి వారపు సంతను సందర్శించి అక్రమంగా కాఫీ కొనుగోలు చేస్తున్న వ్యాపారస్తులను హెచ్చరించారు. అనంతరం వారపు సంతకు తరలివచ్చిన గిరిజనులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మన్య ప్రాంతంలో సాగవుతున్న కాఫీ వండ్లను పాడేరు ఐటిడిఏ సహకారంతో గిరిజన సహకార సంస్థ, ఏకో పల్పింగ్ కాఫీ సంస్థల ద్వారా ప్రతి గ్రామంలో కొనుగోలు చేపట్టడం జరుగుతుందని, కాఫీ పండ్లు కేజీ రూ. 35 లు, కాఫీ గుళ్ల 135 నుంచి 150 లు, పార్చ్మెంట్ 270 నుంచి 290 లు చొప్పున కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే మండలంలోని అన్నవరం, లోతుగెడ్డ జంక్షన్, చింతపల్లి, లంబసింగి వారపు సంతలతో పాటు లోతుగెడ్డ, తాజంగి, చిట్రాలగొప్పు తదితర ముఖ్య కూడళ్ళలో కాఫీ కొనుగోలుపై కాఫీ లైజన్ వర్కర్స్, ఫీల్డ్ కన్సల్టెంట్స్ చేత విస్తృతంగా ప్రసారం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ ఏఈఓ జి అప్పలనాయుడు, మండలానికి చెందిన కాఫీ లైజెన్ వర్కర్స్, ఫీల్డ్ కన్సల్టెంట్స్ పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: నవరత్నాలు పథకంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి వాలంటీరు ప్రజలకు చేరువయ్యే విధంగా చేస్తున్నారని వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే గణేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే మళ్ళ విజయప్రసాద్ అన్నారు. బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు నర్సీపట్నం మున్సిపాలిటీకి సంబంధించి వార్డు వాలంటీర్లు, కన్వీనర్లు ఇన్చార్జిలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎన్నో పథకాలు అమలు చేసి పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గుడిబండ ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్లు తమరాన అప్పలనాయుడు, గొలుసు నరసింహమూర్తి, నర్సీపట్నం మండల పార్టీ అధ్యక్షులు సుర్ల సత్యనారాయణ, ఏకాశివ, కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, బోడపాటి సుబ్బలక్ష్మి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మళ్ల గణేష్, వైసిపి సీనియర్ నాయకులు గుడబండ నాగేశ్వరావు, చెరుకూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శోభా వీరభద్రరాజుకు నివాళులు

విశాలాంధ్ర - అనంతగిరి: మండల మాజీ ఎంపీపీ శోభ వీరభద్ర రాజు పెద్దకర్మ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకుల మధ్య జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వీరభద్రరాజుకు మాజీ మంత్రి శ్రావణ్ కుమార్‌తో పాటు పలువురు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హైమావతి, మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ మెంబర్ సివేరి అబ్రహం, టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు దోన్నుదొర, రాష్ట్ర ఎస్ టి సెల్ ఉపాధ్యక్షులు సాగర సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు, కార్యదర్శి ఆనంద్, స్థానిక సర్పంచ్ పాంగి అప్పారావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి నేగల సుందరరావు, సర్పంచులు జన్ని అప్పారావు, పాంగి పాండురంగస్వామి, మాజీ సర్పంచ్ వాసుదేవ్, మాజీ ఎంపిటిసి కొర్ర కొండమ్మ, పెనుమాల కృష్ణారావు, గన్నారావు, వీరమల్ల శివ, బిడ్డ మహేష్, సుశీల కొర్ర, ఎస్ సి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నిర్మల, వైస్ సర్పంచ్ నరేంద్ర, బిడ్డ లక్ష్మణ్, దుంబారి శ్యామ్,అరుకు ఐటిడిపి కోకన్వీనర్ ఉబ్బేటి శివసాగర్ ,మురళి జన్ని శ్రీను, యారగడ త్రిమూర్తులు, గొండ రామకృష్ణ, పెరుమల అప్పలస్వామి, కదురి రవి, పంచాలి సన్నిబబు, సంకుపర్తి వెంకటేష్,మహేష్ పాల్గొన్నారు.

జీ తెలుగులో బింబిసార, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: అద్భుతమైన సీరియల్స్, సూపర్ హిట్ సినిమాలతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునే జీ తెలుగు ఇప్పుడు కొత్త ఏడాది 2023లో కూడా ఆడి యన్స్‌కి అద్భుతమైన ఎంటర్టైన్ మెంట్ ఇచ్చేం దుకు సిద్ధమైందని ఆ ఛానల్ ప్రతినిధి చెప్పారు. ఇందుకోసం ఓ సరికొత్త సీరియల్ని ప్రారంభి స్తోం దని, అలాగే సూపర్ హిట్ సినిమా బింబి సారను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేయ బోతోందన్నారు. ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తోందన్నారు. అలాగే మహి గౌతమి, రాఘవేంద్ర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్‌ను ప్రారంభిస్తున్నామని, ఈ సీరియల్ జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు.

మిర్చి తెగుళ్ల పట్ల జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర - ఎటపాక: ఏజన్సీ ప్రాంతాల్లో మిర్చి పంటలకు వచ్చే తెగుళ్ల పట్ల జాగ్రత్తలు పాటించాలని సోమన్న అన్నారు. బుధవారం నెల్లిపాక గ్రామంలో చంద్ర శ్రీనివాస్ అధ్వర్యంలో మిర్చి పంటలను పరిశీలించారు. మిర్చి పంటలకు వచ్చిన తామ ర పురుగు, నల్లనల్లి, తెల్లనల్లి వంటి తెగుళ్ల నివారణకు ఇమ్యూ నో రిచ్ అలాగే వారం రోజులు పులియ బెట్టిన వుల్లటి మజ్జిగ రెండు కలిపి మిర్చి వంటలపై స్ప్రేయింగ్ చేస్తే మంచి ఫలి తాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో భద్రాచలం కో ఆర్డినేటర్ జోగయ్య, స్థానిక రైతులు కిలారీ వెంకన్న, మందలపు రామారావు, గుర్రం శ్రీను, బోల్ల రమేష్, శ్రీనివాస్, ఎపురి సత్య నారాయణ, కర్రీ శ్రీను, ముప్పాళ్ళ వీర వెంకయ్య ఉన్నారు.

టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర - జి.మాడుగుల: వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక అనేకమంది వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బుధవారం కుబిడిసింగి పంచాయతీ చింతలగుంది, పెద్దలోచలి పంచాయతీ చిన్న సంఘం పిన్నలోచలిలో మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా,పెద్దలోచలి పంచాయతీ చిన్న సంఘం, బోర్రతాడి, పిన్నలో చలి, సిందుగుల, రమణ బంధ చాకిరేవు గ్రామాలకు చెందిన సుమారుగా 200 కుటుంబాలు 1000 మంది వైసీపీ కార్యకర్తలు టీడీపీలో చేరారు. వీరిని నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పార్టీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సోమేలి చిట్టిబాబు, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ అండతోనే రెవెన్యూ స్థలంలో అక్రమ కట్టడాలు

విశాలాంధ్ర - పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రంలోని పాడేరు పట్టణ నడిబొడ్డున వున్నా రెవిన్యూ అధికారుల నివాస క్వార్టర్స్ సమీపంలోని రెవిన్యూ స్థలంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గిరిజనేతరుడు రెవిన్యూ అధికారులు అండతో మార్కెట్‌లో సుమారుగా 20 లక్షలు విలువ గల ప్రభుత్వ స్థలాన్ని గిరిజనేతరుడు దర్జాగా కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్నారు. గిరిజనేతరుడు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడిన పాడేరు మండల రెవిన్యూ అధికారులు మాత్రం గిరిజనేతరుడు నిర్మిస్తున్న బహుళ భవంతిపై వరుస కథనాలు ప్రచురించినా కనీసం స్పందన లేకపోవడం లేదు. రెవిన్యూ అధికారులు స్థానికంగా వున్న వీఆర్వో, ఆర్ఐలు ఎందుకు మౌనంగా చోద్యం చూస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రభుత్వ స్థలంలోనే గిరిజనేతరుడు 1/70 చట్టాన్ని అతిక్రమించి అక్రమ కట్టడాలు చేస్తున్న ఎందుకు స్పందించటం లేదని గిరిజన ప్రజా సంఘాలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు స్పందించి గిరిజనేతరా వ్యాపారి నిర్మిస్తున్న ప్రభుత్వ స్థలం అక్రమ కట్టాడాన్ని నిలుపుదల చేయాలని లేకుంటే, అల్లూరి జిల్లా కలెక్టర్‌కు రెవిన్యూ అధికారులు పనితీరుపై గిరిజన ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు.

ప్రజా రక్షణ కోసం భద్రతా చర్యలు తీసుకుంటే ప్రభుత్వంపై విమర్శలా..?

విశాలాంధ్ర -పాడేరు: ఇరుకు ప్రాంతాల్లోనూ, సంధుల్లోనూ సభలు, సమావేశాలు పెట్టి ప్రజల ప్రాణాలు తీస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదని, ప్రజలు ప్రాణాలు పోతున్నా చంద్రబాబు అవే పొరపాట్లు చేస్తూనే ఉన్నారని,ప్రజా భద్రత దృష్ట్యా సంధుల్లోని పంచాయతీరాజ్ రోడ్ల పైనా అనుమతులు లేకుండా సమావేశాలు నిర్వహించకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే లేనిపోని విమర్శలు చేయడం తగదని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండలం బొడ్డపుట్టు, సరియపల్లి, వై. సొలములు, డి. సోలములు గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేసే విదంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. 312 గడపలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గల్లేలి అశ్విజ, ఎంపీటీసీలు మాదిలి సుబ్బమ్మ, పలాస రాజేశ్వరి, చిట్టెమ్మ వైస్ ఎంపీపీ కుంతురు కనకమ్మ ,సర్పంచ్లు సోమల లక్ష్మణరావు, వంతల. రాంబాబు, పార్వతమ్మ, నీలకంఠ, వ్యవసాయ సలహా మండల చైర్మన్ మినుముల సరస్వతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుతంగి. సూరిబాబు, మాజీ ఎంపీపీ మంగ్లన్న దొర తదితరులు పాల్గొన్నారు.

హాస్ బ్రో మోనోపాలీ, గేమ్ ఆఫ్ లైఫ్ తెలుగులో లాంచ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ గ్లోబల్ ప్లే అండ్ ఎంటర్టైన్మెంట్ కంపెనీగా పేరుతెచ్చుకున్న హాస్. హాస్ బ్రో, తన క్లాసిక్ గేమ్ లు అయినటువంటి మోనోపోలీ, గేమ్ ఆఫ్ లైఫ్ మోనోపోలీ డీల్ కార్డ్ గేమ్లను ఇప్పుడు తెలుగులో లాంచ్ చేస్తున్నట్లు కమర్షియల్ డైరెక్టర్ లలిత్ పర్మార్ తెలిపారు. మోనోపోలీ డీల్ కార్డ్ గేమ్ హిందీ తమిళ వెర్షన్‌ను ప్రారంభించిన తర్వాత హాస్ ఇండియాకు ఇది మరో మైలురాయిగా చెప్పవచ్చునన్నారు. తెలుగులో ఎండ్-టు-ఎండ్ గేమ్ ప్లేతో, తల్లిదండ్రులు తమ పిల్లలను ఆటలు ఆడేటప్పుడు తెలుగు చదవడం, మాట్లాడడం సాధన చేయడాన్ని దీనిద్వారా ప్రోత్సహించవచ్చునని చెప్పారు.

ఉచిత బియ్యం గడువు పెంపు

విశాలాంధ్ర - చింతూరు: డిసెంబరు నెల ఉచిత బియ్యం పథకం పంపిణీ గడువు తేదీని అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణంలకు, డి ఆర్ డిపో లకు 7వ తేదీ వరకు పొడిగించిందని సబ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ అవకాశాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చింతూరులో వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - చింతూరు: చింతూరులో బుధవారం వాహనాలను సిఐ అప్పలనాయుడు, ఎస్సై యాదగిరి తనిఖీ చేశారు. చింతూరు శబరి బ్రిడ్జిపై ఆటోలు, ద్విచక్ర వాహనదారులను ఆపి రికార్డులను తనిఖీ చేశారు. అన్ని పత్రాలు కలిగి ఉండాలని లేనిచో వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: మండలంలోని చినమ్మటపల్లి గ్రామ సచివాలయ నిర్మాణ పనులను సర్పంచ్ పిట్ట రామారావు బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వ ఆదేశాల మేరకు సిమెంటు, ఇసుక, చిప్స్‌తో పాటు సచివాలయ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఏఈ రాఘవరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, మడకం శారద, తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్ తనిఖీ

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని ధర్మవరం గ్రామంలో ఉన్న సినిమా థియేటర్‌ను బుధవారం నర్సీపట్నం ఆర్డీవో భవానీ శంకర్ తనిఖీ చేశారు. ప్రస్తుతం ఒక థియేటర్ పదర్శన ఉండగా రెండో స్క్రీన్ పదర్శన అనుమతి కోసం యజమాని దరఖాస్తు చేసుకున్నారు. దీంతో తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న థియేటర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్, మండల సర్వేయర్ త్రిమూర్తి, థియేటర్ ప్రొప్రయిటర్ చైతన్యవర్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోటలో పెన్షన్ పెంపు వారోత్సవాలు

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో గల కొత్తకోట గ్రామంలో పెన్షన్ పెంపు వారోత్సవాలు నాలుగో రోజు బుధవారం ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ ఆదేశాలతో జిల్లా వైసీపీ నాయకులు ఆదిమూర్తి, రావికమతం మండల జడ్పిటిసి తలారి రమణమ్మ సచివాలయం 1 లోనూతనంగా నియమించిన సచివాలయం కన్వీనర్లు శీలం శంకర్రావు, భీమరాజీ వెంకట్, ద్వారపరెడ్డి రమణమ్మ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెమవరపు రమణ తదితరులు పాల్గొన్నారు.

జీవో 1ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ: రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు, సభలు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ఈ జీవో తీసుకొచ్చారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకి ఆ జీవో పెనుముప్పని పేర్కొన్నారు. హక్కులు హరించడానికే జీవో ఉపయోగపడు తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ జీవోని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు, పౌర హక్కు సంఘాలు, న్యాయ వాదులు ప్రజలు ఈ జీవోని వ్యతిరేకించాలని గనిశెట్టి పిలుపు నిచ్చారు.

బ్రెయిలీ జయంతి

విశాలాంధ్ర - చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలధికారిణి యంయస్ ఐ.జోగేశ్వరి ఆధ్వర్యంలో బ్రెయిలి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యావేత్త బ్రెయిలి నాలుగేళ్ల వయసులోనే కళ్ళు కోల్పోయారన్నారు. చూపు లేని వారు సులువుగా చదువుకునేందుకు వీలుగా బ్రెయిలి లిపిని సృష్టించారన్నారు.

చోడవరం: స్థానిక భవిత కేంద్రంలో బుధవారం లూయిస్ బ్రెయిలీ జయింతి సంగర్భంగా ఎం.ఈ.ఓ శ్రీనివాసరావు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.రవికళ తదితర ఉపాధ్యాయులు బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిల్లలకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ కె.వి.ఎం.నాయుడు, మొయిన్ స్కూలు హెచ్.ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా మంజూరైన పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం: నాతవరం మండలం జిల్లేడిపూడి గ్రామ పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన ఐదు పింఛన్లు వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ లాలం లోవ, ఎంపిటిసి సభ్యులు ఇ.పుష్ప బుధవారం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారం రూ.250చొప్పున పెంచారని ఈ మూడేళ్లలో పింఛన్ కానుకగా రూ.2,750లకు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యూత్ నాయకుడు లాలం తాతీలు, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయ నిర్మాణ పనులు ప్రారంభం

విశాలాంధ్ర - కూనవరం: కూనవరం పోలీస్ స్టేషన్ ఎదురుగా వైసీపీ నూతన కార్యాలయ నిర్మాణ పనులను ఆ పార్టీ ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పిటిసి గుజ్జ విజయ, ఎంపీటీసీ కొమ్మాని అనంత లక్ష్మి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థలదాత కొమ్మాని సునీతను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభిరామ్, సర్పంచ్ తెల్ల నిరోషా, మండల కార్యదర్శి వునుగుపాటి భరత మూర్తి, మండల మహిళా అధ్యక్షురాలు కొమ్మని సునీత, మండల నాయకులు గుజ్జ బాబు, కొమ్మని మోహన్‌రావు, కొమ్మని వీర్రాజు, కూనవరం గ్రామ సచివాలయ కన్వీనర్ వెంకట్రావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అప్రజాస్వామ్య పాలన

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: రాష్ట్రంలో అప్రజాస్వామ్య పరిపాలన రాజ్యమేలు తుందని టీడీపీ పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను ఆరోపించారు. కుప్పం నియోజకవర్గంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ను అడ్డుకున్నందుకు నిరసనగా వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రతిపక్షాలు అణిచివేతకు గురి చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ మూతికి, కళ్లకు నల్ల బ్యాడ్జీలు కట్టుకొని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతకాయల రాం బాబు, లెక్కల గోవింద నాయుడు, కట్టా శ్రీను, పల్లా విలియం కేరి, సూరా సుబ్రహ్మణ్యం, చిరు కూరి పేర్రాజు, గుల్లా నాగరాజు, మలిపెద్ది వెంక టరమణ, వేములపూడి అప్పారావు, అది, బోడ పాటి శ్రీను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్యానల్-2నే గెలిపించండి



విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్‌లో ఈనెల 7న జరగనున్న ఓబిసి అసోసియేషన్ ఎన్నికల్లో ప్యానెల్ 2నే గెలిపించాలని ప్రచారం చేశారు. సీరియల్ నెంబర్. 2 పై "ఉంగరం" గుర్తుతో పోటీ చేస్తున్నామన్నారు. భారీ మెజారిటీతో గెలిపించాలని బి.అప్పారావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ప్లాంట్ పరిరక్షణ పోరాటంలో ముందుంటామని, సామాజిక బాధ్యతగా నిర్వర్తిస్తామని, ఓబిసి ఉద్యోగులకు ప్రత్యేక భీమాకై కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యు శ్రీనువాస్‌రావు, మునిరి శ్రీనువాస్‌రావు, చిన్నింనాయుడు, కామేశ్వరరావు, కె.రామకృష్ణ, వి.నర్సింగురావు, నాయుడు, తదితర్లు పాల్గొన్నారు.

కండీషన్‌లో ఉన్న బస్సులను తిప్పండి

విశాలాంధ్ర - జికేవీధి: ఘాట్‌రోడ్లలో కండిషన్ గల బస్సులను నడపాలని జికేవీధి మండలం పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ, ఉప సర్పంచ్ ఎల్.కుమారి, వైస్ ఎంపిపి ఎస్.ఆనం దరావు, పిఎసిఎస్ చైర్ పర్సన్ వి.ప్రసాద్, ఎఎంసి డైరెక్టర్ వి.త్రిమూర్తులు, వార్డు మెంబర్లు కోరు తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సీపట్నం నుంచి చింతపల్లి వరకు ఉదయం 9 గంటలకు సమయానికి రంపుల మీదుగా వచ్చే కేడిపేట చింతపల్లి టిప్‌ల బస్సు ఈ నెల 2వ తేదీన ఆగిపోయిందని, మరలా అదే బస్సును బుధవారం రంపుల ఘాటిలో ఆగిపోయి ందన్నారు. ఈ విషయాన్ని నర్సీపట్నం ఆర్టీసి డిఎం దృష్టిసారించి ప్రయాణికులు సౌకర్యార్థం కాలం చెల్లిన బస్సును కాకుండా కండిషన్‌లో ఉన్న బస్సును నడపాలని కోరుతున్నారు.